# మానవుడా! జయించలేవు




**ప్రభంజనం**

అమావాస్య రాత్రి 9 గంటలయింది. కాలాంజనం వెదజల్లినట్లు, హాలాహలం వర్షిస్తున్నట్లు చిక్కటి చీకటి. నారాయణమ్మ చేతిలో లాంతరుతో వీధి అరుగు మీద నిలబడి కళ్ళల్లో వత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నది. శ్రమతో నోము తాటించుకుంటూ మెట్లదరికి వచ్చిన కాంతయ్యను ఆత్రంగా అడిగింది.

'సత్తి బాబేడండీ?'

మొదటి మెట్టుపై మోపిన కాలు ఎత్తకుండానే నిలబడిపోయ్యాడు కాంతయ్య.

"ఇంకా రాలేదూ? పొద్దువాలగానే పంపేశానే" అన్నాడు తమాయించుకొని. నారాయణమ్మ చేతిలో లాంతరు జారిపోయింది. మొదలునరికిన చెట్టులా కూలబడిపోయింది. అప్పటి వరకూ గుట్టుగా భర్త వెంట వస్తాడనే ఆశను ఆలంబనం చేసుకొని తొక్కిపట్టి ఉంచిన దుఃఖం పెల్లుబికింది. ఒక్కసారిగా గొల్లుమంది. కాంతయ్యకు కంగారుతో మతిపోయింది. రెండు నిముషాల వరకూ కాలు కదపలేదు. పెదవి మెదపలేదు. ఈలోగా పక్కింటి దంపతులు సీతమ్మా, గోపయ్యా లాంతరు పట్టుకొని 'ఏంట్రా' అంటూ హడావుడిగా వచ్చారు.

"ఆదేమిరా కాంతయ్యా. ఏమైంది" అడిగాడు గోపయ్య. నారాయణమ్మ మరింత బావురుమంది.

"మా సత్తిబాబ మధ్యాహ్నం ఏటువతలికి నాకు అన్నం తెచ్చాడు. పొద్దువాలే టప్పుడే వాణ్ణి పంపేశాను. ఇంటికింకా రాలేదు."

"వాడెక్కడా పెత్తనాలు కూడా చెయ్యడు గదయ్యా. ఎక్కడకు వెళ్ళి వుట్నా. రోజూ వెలుగుండగానే వచ్చేస్తున్నాడే" అంది సీతమ్మ.

"మరేనమ్మాయ్. వాడెక్కడికీ వెళ్ళడు సీతమ్మక్కోయ్. ఎప్పుడూ ఇంత రాత్రి దాకా ఉండలేదు బాబోయ్" నారాయణమ్మ హడలిపోతున్నది.

"ఒకవేళ అలా రెండడుగుల కొత్తూరు పెద్దమ్మ గారింటికిగానీ పోయాడేమో" సీతమ్మ అందించింది.

దీనితో కాంతయ్యా కొరత నిలదొక్కుకున్నాడు. మునిగిపోతున్న వాడికి గడ్డిపరక సైతం మహా మేరువు. కావచ్చునేమోనని కాంతయ్యకు కొంచెం ధైర్యం కలిగింది.

"అలా వెళ్ళడమ్మోయ్. ఒకరు దగ్గరుండి బలవంతాన తోసుకెళ్ళితే గాని కొత్తూరు వెళ్ళడక్కోయ్. నా కొడుకోయ్. నా సత్తి బాబోయ్" నారాయణమ్మ గుండె బాదుకొంది. సత్తిబాబు తత్వం తల్లికి పూర్తిగా తెలుసు. ఆమె గోలతో కాంతయ్యకు అసలు పాలుపోవడంలేదు. అయినా ఏమనడానికీ సాహసం చాలడంలేదు. లోలోన కాంతయ్యకూ అంతంతగానే ఉంది.

"ఏరే పాటిగా ఉందేంరా కాంతయ్యా" గోపయ్య అడిగాడు.

"మీరూరుకుందురూ ఓ క్షణం ఏ మాట ఎప్పుడనాలో కూడా తెలీదు. బొత్తిగాను." సీతమ్మ గోపయ్య వంక చూసి కసురుకుంది. గోపయ్య నాలుక కొరుక్కున్నాడు. నారాయణమ్మ శోకం దీనితో పూర్తిగా కట్టలుతెంచుకొంది. పైకి తేలడం లేదుగానీ తొలినుండీ ఆమెనీ అనుమానమే రంపాన పెడుతున్నది పదిమందీ పోగయ్యారు. ఆర్తాలు, సమాధానాలతో అలజడి ప్రారంభమైంది. కాంతయ్య గుండెలో భయం గుబులుకొంది. కంగారు పట్టుకొంది. నిబ్బరం సడలిపోతున్నది. మాట్లాడిన ఒకటి రెండు మాటలూ తడబడిపోయాయి.

"ఒరే కాంతయ్యా, వూరికే అలా కంగారు పడిపోతావేమిరా. ఆ లాంతరుచ్చుకో. దొరయగారి పొలందాకా వెళ్ళొద్దాం"

"ఒరే రాజా, నువ్వూ రెడ్డి కొత్తూరు పోయిరండి"

"నువ్వుండమ్మా నారాయణమ్మా. ఎక్కడికి పోతాడు. కొత్తూరే పోయుంటాడు. ఏమీ లేనిదానికి అలా హడలిపోతావేంటి." చేతిలో లాంతర్లతో సూరయ్యా, కాంతయ్యా మరో యిద్దరూ పొలం వేపు వెళ్ళారు. రాజా, రెడ్డి కొత్తూరుకు అడ్డతోవ తొక్కారు.

వూరికి సుమారు రెండు మైళ్ళల్లో ఏటికి ఆవల పొలం దమ్ము చేయిస్తున్న కాంతయ్యకు [illegible]

పట్టుకెళ్ళిన సత్తిబాబు ఏమయ్యాడో గాని ఇంటి కింకా రాలేదు. సత్తిబాబు కాంతయ్యకు ఒక్కగానొక్క కొడుకు. నారాయణమ్మ పది సంవత్సరాలు వెయ్యి వ్రతాలూ, యాత్రలూ చేస్తే సర్వేశ్వరుడు ఒక అమాయకుణ్ణి, అర్భకుణ్ణి ఆ దంపతులకు ప్రసాదించాడు. అవుగాక. మండు టెండారితో దాహంతో ప్రాణం కడబట్టిపోతున్న బాటసారులకు చలి వెలమ కనుపించింది. కన్ను పొడుచుకొన్నా కాని రాని అంధకారంతో అడుగు తీసి అడుగు వెయ్యలేక తడుముకొంటున్న వారికి చేతికి దీపం అందింది. ఒక్కగానొక్కడవడం, కాపక కన్న వాడవడం చేత వాణ్ణి అపురూపంగా అరచేతుల్లో పెంచుతున్నారు. పద్నాలుగేండ్ల సత్తిబాబెంత అమాయకుడో అంత అభిమాని. ఎంత అర్భకుడో అంత పౌరుషం, పట్టుదలా గలవాడు. వేళాకోళానికైనా ఎవరేమన్నా వెర్రికోపంతో విరుచుకు పడిపోతాడు. పట్టక పట్టక దేనికైనా పట్టుబట్టాడో దాని అంతు తేల్చకుండా వదలిపెట్టడు. తల్లి తండ్రులైనా వాడి విషయంలో జాగ్రత్తగా ఉండవలసిందే. తోటివారితోనైనా చేరడు. ఎవరేనా పల్కరిస్తే ముక్తసరిగా సమాధానం తప్ప తానై ఎప్పుడూ మాట్లాడడు. వాడికి యింటి నుండి చేలోకి, చేను నుండి యింటికి మాత్రమే సరిగా దారి తెలుసు. మరో చోటికి ఎక్కడకు వెళ్ళాలన్నా తల్లి బుజ్జగింపూ, తండ్రి పనుపూ, రెండో వాడితోడూ కావాలి. విచిత్రమైన, విలక్షణమైన వ్యక్తిత్వం వాడిలో రూపు దిద్దుకొంటున్నది.

కాంతయ్యా, సూరయ్యా పొలిమేర దాటి పదిగజాలు వెళ్ళారు. ఎదురుగా ఒక మనిషిని బుజాన వేసుకొని దొరయ్యగారి పెద పాలేరు గంగన్నా, ఆ వెనుక దొరయ్యా, వారి ఉద్ధారుడు నరసన్నా తలలు దించి వస్తున్నారు. అందరినీ ఆనవాలు పట్టాడు సూరయ్య. గంగన్నను దగ్గరకు రానిచ్చి చేతిలో లాంతరు గంగన్న భుజం మీద ఉన్న మనిషి మీదికి ఎత్తి పట్టుకొని 'వీరెవరు దొరయ్య బావా' అని అడిగాడు సూరయ్య.

"సుబ్బారావు బావా" అన్నాడు దొరయ్య కంఠశోషతో దిగులు తోసుకొంది.

"ఇదేం బావా" ఆశ్చర్యంగా అడిగాడు సూరయ్య.

"ఇదో కర్మమండి. సూరయ్య కాపు గారూ" గంగన్న సమాధానం చెప్పాడు.

"అసలేం జరిగింది బావా"

"అవు. అదే మా పెద్దావు లేదూ, తెగబలిసి పాడి చేసిందట" దొరయ్యా మాటల్లో పెద్దావుమీద కసి కళకెళ్ళాడిపోయింది.

"మా పెద్దావా! సుబ్బారావును పాడి చేసిందా! అసలేంటో వివరంగా చెప్పు" చాలా వింత విషయం విన్నవాడిలా విస్తుపోయాడు సూరయ్య.

"ఒకగంట కింద పేట చేలోంచి వచ్చి సుబ్బారావు కోసం అడిగితే మధ్యాహ్నం పెద్దావును తోలుకొని పాల పొలం వెళ్ళాడనీ అవు వచ్చి చాలా సేపయినా సుబ్బారావు రాలేదనీ మా చెల్లి చెప్పింది. ఇదేమిటాని నేనూ, గంగన్నా, నరసన్నా పాల దగ్గర కెళ్ళాం. మేం వెళ్ళేటప్పటికి పాల పంచలో పడి ఉన్నాడు సుబ్బారావు కదలా మెదలకుండా. 'ఏంరా' అంటే 'పెద్దావు పెద్దావు'అన్నాడు. మూర్ఛంగదా వళ్ళంతా చిమ్మి పారేసింది. మాట్లాడలేకపోతుంటేనే. మనిషి యిప్పుడు అంత మనలో లేడనుకో" దొరయ్య వివరించాడు.

సూరయ్య నోరు తెరుచుకొని వింటున్నాడు. సుబ్బారావు మెల్లగా మూలిగాడు.

"పెద్దావంటే మీ కోడలు పుట్టింటోరు తోలిపెట్టింది గదూ, అది ఉట్టి సత్తిగోవు కద బావా"

సుబ్బారావు కదిలాడు. బాధగా మూలిగాడు.

"దానికేం పోగాలం వచ్చిందయ్యా. ఇదేదో విత్రంగా ఉందే. అయితే మరేం ప్రమాదం లేదుగదా"

"విత్రం ఏంటి బాబూ. మా సిత్రంగా ఉంటేనూ. మరేం పెమాదంనేదులెండి" గంగన్నకూ ఈ విషయం చాలా విడ్డూరంగానే ఉంది మరి.

"నువ్వెందాకా. లాంతరుచ్చుకొని బయల్దేరావు" దొరయ్య అడిగాడు.

"తొలెళ్ళి మద్దెలతో మొరెట్టుకు దిస




డిస్ట్రిబ్యూటర్లు.
కంపెనీ, 214, గోవిందప్పనాయక్ వీధి, పో. బా. నెం. 1902, మద్రాస్—1.

## సలహా

క్షీణించియిన ఆనందం, బలం, శక్తిని తిరిగి ఇచ్చేందుకు ఆహ్లాదకరమైనది. నరాల బలంకు వైఫల్యతకు వాడే తైలం. 1 సీసా రు 11-60 స్పెషల్ రకం అర్జంటు గుణంకు రు. 27/- వయస్సు పంపుతూ జవాబుకు కవరు పంపాలి.

డాక్టర్ రత్నం సన్స్,
Sex Specialists (Estd 1904)
అజంపురా మార్కెట్ వద్ద, మలకపేట బిల్డింగ్,
హైదరాబాద్—36 (ఆంధ్రప్రదేశ్)

## ఇవి చదివేరా?

విద్యాదర్శిని:- మీ పిల్లల బాగుకు పనికివచ్చే కొన్ని వందల ఉపయోగ విద్యా వివరాలు రూ.5 00
దేశిపనులు:- దనసంపాదనకు పనికివచ్చే అనేక వందల మంచిసరుకులుచేసే సులభ మార్గాలు రూ.3 50
మంత్రశక్తి:- మీకోర్కెలు సిద్ధింపజేసే అనేకమంత్రాలు వాటి గొప్పరహస్యాలు, సాధన మార్గాలు రూ 3·50
జీవిత రహస్యాలు:- మీదాంపత్యసుఖానికివెంటనే తెలుసుకోదగ్గ అనేక కామ సూత్రాలు రూ 3 50
యువతి:- స్త్రీలనుగురించి తెలుసుకోదగ్గ అనేక మంచి కుతూహల విషయాలు రూ. 3 50
సంతానము:- అవుసరం లేనపుడు గర్భం రాకుండా 60 నవీన సులభ మార్గాలు రూ 3 50
పోష్టుఖర్చులుచితం దేశసేవ ప్రచురణలు,ఏలూరు, ఆర్డరుకు వ్రాస్తే వి. పి. పోష్టుద్వారా పంపబడును


# మానవుడా జయంనీకు

చెప్పుతారు చూసావూ కాంతయ్యగారి సత్తిబాబు మధ్యాహ్నం పీడికి భోజనం పట్టుకెళ్ళి యింకా తిరిగి రాలేదు. పొద్దువాలగానే పంపించేసాడట కాంతయ్య. అలా మీ పొలం దాకా పోయివద్దామనీ'' అన్నాడు సూరయ్య.

గంగన్న భుజం మీద ఉన్న సుబ్బారావు గంగన్న మెడను గట్టిగా పెనవేసుకొన్నాడు. గంగన్నకు ఒక క్షణం ఊపిరాడలేదు.

''సరిసరి. వాడెక్కడా కనిపించలేదే. అయినా వెళ్ళిరండి'' దొరయ్య ముందుకు సాగాడు. గంగన్నా, నరసన్నా అనుసరించారు. సుబ్బారావుకు ఊపిరాడింది.

దొరయ్యా, కాంతయ్యా ఆ గ్రామంలో పంచాయతీ ఎన్నికలైన దగ్గర్నుండీ మాట్లాడుకోవటంలేదు. అంతవరకూ వారిద్దరూ కృష్ణార్జునులు. ఇటు స్నేహితుడూ, మోతుబరీ ఐన దొరయ్యకు చేయూత నివ్వలేక అటు వదినెగారి కొడుకు తన భాగ్యానికి మూలకారకుడూ అయిన కృష్ణమూర్తిని సముదాయించనూలేక సతమతమై చివరకు ఇరువురకూ కాకుండా మధ్య నిలబడిపోయాడు కాంతయ్య. అది చాలు కృష్ణమూర్తికి. అధ్యక్షపీఠం అలంకరించాడు. కృష్ణమూర్తి మీదికంటె కాంతయ్య మీదనే వైరం పెంచుకొన్నాడు దొరయ్య. ఈ సాకుతో గ్రామం దగ్ధమై పోయింది. నాటి నుండీ దొరయ్య యింటి మీద కాకి కాంతయ్య ఇంటిమీద వాలదు. వారివారి పాలికాపుల మధ్య కూడా పచ్చగడ్డి భగ్గునమండుతుంది. ఇరుపక్షాలకూ అంటీ ముట్టని సూరయ్యలు ఇద్దరు ముగ్గురే గ్రామానికంతకూ.

ఇల్లు చేరగానే తమ రాక కోసం ఎదురు తెన్నులు చూస్తున్న లక్ష్మమ్మను గద్దించి నట్లు అడిగాడు దొరయ్య. ''పెద్దావు ఎక్కడ చచ్చిందే'' కంఠంలో క్రౌర్యం ఖంగున మోగింది. లక్ష్మమ్మ అదిరి పోయింది. గంగన్న జరిగింది చెబుతున్నాడు. దొరయ్య వీధి కొట్టు గదిలోనికి వెళ్ళి కావడి బద్దతో కాలయముడిలా బైటకు వచ్చాడు. సావడిలో మంచం మీద సుబ్బారావును పడుకోబెట్టాడు గంగన్న. లక్ష్మమ్మ సన్నగా ఏడుస్తూ కొడుకు శరీరమంతా తడిమి తడిమి చూసుకొంటున్నది. సుబ్బారావు తలవైపున జయలక్ష్మి పమిట చెంగుతో కళ్ళొత్తుకుంటూ గుడెల్లి దుఃఖిస్తున్నది. దొరయ్య ప్రయత్నాన్నంతగా పట్టించుకో లేదు లక్ష్మమ్మ.

''పెద్దావు ఎక్కడుందే'' దొరయ్య ఆవేశంతో ఊగిపోతున్నాడు.

''ఇప్పుడు దాన్నిగాని బాత్తారా ఏంటి'' అంది లక్ష్మమ్మ భర్త వంక భయంగా చూస్తూ.

''బాదటం ఏంటి. చంపేస్తాను దాన్ని వాళ'' అంటూనే దొడ్డివైపు తిరిగి రెండు అడుగులు వేసాడు. లక్ష్మమ్మకు దొరయ్య తిక్క తెలియందికాదు. గమ్మున వచ్చి కావడి బద్ద పట్టుకొంది రెండు చేతుల్తోనూ.

''ఆవును చంపటం మహాపాపం సుమండీ. అసలే మనరోజులు తిన్నగాలేవు. ఇదంతా మన ఖర్మ. దాన్ని ఏంచేసి ఏంలాభం. పెద్దావు సుబ్బయ్యని పొడిచిందంటే నాకింకా నమ్మకం కుదరడంలేదు'' అన్నది లక్ష్మమ్మ.

''రేపు నిన్ను కూడా వాలుగుపోట్లు, పొడిస్తేగానీ నీకు నమ్మకం కుదరదులే. లే అడ్డురాకు. ఇవ్వాళ దాని అంతు చూస్తాను'' దొరయ్య లక్ష్మమ్మ చేతితో కావడి బద్దను బలంగా విదలించాడు. లక్ష్మమ్మ దొరయ్య రెండుకాళ్ళూ పట్టుకొంది.

''నా మాట వినండి. ఆవును చంపటం అందులోనూ చూలుతో ఉంది. మీకు తెలియదూ కోడలు కడుపుతో ఉంది. పదేళ్ళకు దేవుడికి దయ కలిగింది. కొంచెం నిదానించండి'' లక్ష్మమ్మ జయలక్ష్మి వంక చూసింది. చివరి మాటతో దొరయ్యకు ఆవేశం వదిలింది. ఆలోచన కలిగింది. నరసన్నకు సైకిలిచ్చి డాక్టరుగారిని ఉన్న పాళంగా తీసుకు రమ్మని పెట్టుం పంపించాడు దొరయ్య.

సత్తిబాబును వెదక వెళ్ళినవారు తిరిగి తిరిగి ఆందోళనతో నిండిన గుండెలతో యాంత్రికంగా ఇల్లు చేరారు. నాదాయి బమ్మ తెల్లవార్లూ ఒకేలాగ నెత్తీనోరూ బాదుకొంది.

ఉదయం దొరయ్యగారి ఏటిదరి పొలానికి దిగువ ఒకమైలు దూరంలో మాలగని సమీపంలో ఏటి ఒడ్డునే ఉన్న ఈత తుప్పకు తగులుకొని వెల్లకిలా పడిఉన్న శవాన్ని దూరాన్నుండే భయం భయంగా చూస్తున్న వారిలో కాంతయ్యగారి పాలేరు ఒక్క అడుగు ముందుకు వేసి సిద్ధైపోయాడు.

కాంతయ్యగారి యింటిలో వెలుగుతున్న చిన్నదీపం ఆరిపోయింది. ఆ దంపతుల చేయూత జారిపోయింది.

పది రోజులయింది.

సుబ్బారావు యింకా మంచం మీద నుండి లేవలేకపోతున్నాడు. పెద్దావు కొమ్ములతో చేసినగాయాలు మానిపెట్టాయి. చిక్కిపోయిన చోట గడ్డకట్టిన రక్తం వల్ల బడి పర్చుకొంటున్నది. డాక్టరు రెండు రోజుల కొకసారి చూసి వెడుతున్నాడు. గాయాలు మానుతున్నా మనిషిలో కదలిక లేదు. సరికదా ఒకవిధమైన వైరాగ్యం కొత్తగా దాపురించింది. చూపుల్లో కలవరం, చేతల్లో తొందర, మాటల్లో తడబాటు కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నాయి. ఒక్క లక్ష్మమ్మే లీలగా గమనించినా నీరసంతో ముడి వేసి సరిపెట్టుకుంటున్నది. సుబ్బారావుకు రాత్రంతా నిద్ర ఉండదు. అటు నుండి యిటూ, యిటు నుండి అటూ అనుక్షణమూ ఒత్తిగిలుతూ ఉంటాడు. ఒక నిముషం ఒకలా పడుకోలేడు. ఒక్కొక్కసారి దిగ్గున లేచి కూర్చుని, వెంటనే దాపు జారిపోయిన కట్టెలా ఒరిగిపోతుంటాడు. అతని కళ్ళూ, నుదురూ పరీక్షగా చూస్తే అతని మనసు, అంతా వేదనానిలయమై ఆలోడనా క్రాంతమైనట్లు అనిపిస్తుంది. తరుచూ రెండు చేతులతోనూ కణతలు గట్టిగా నొక్కుకుంటూ ఉండుండి తలను బలంగా గుద్దుకుంటుంటాడు. కొన్ని దృశ్యాలనూ, సంఘటనలనూ, భావాలనూ స్మృతికి దూరంగా ఉంచాలనే ప్రయత్నం లోనే అవి మనస్సులో మరింత చొచ్చుకుపోతాయి. ఒక విషయాన్ని గురించి అసలు ఆలోచించ కూడదనే తాపత్రయంతోనే ఆ విషయాన్ని అన్నికోణాల నుండీ తర్కించటం జరుగుతోంది. ఇలాంటి వ్యధా చిహ్నాలు సుబ్బారావులో నానాటికీ ప్రస్ఫుటంగా కనుపిస్తున్నాయి. కానీ గూడగలిగే వారెవరు?

ఒక రోజున మధ్యాహ్నం హార్లిక్సు కలుపుతూ "పెద్దావు నిన్నెందుకు పొడిచింది నాయనా" అని లాలనగా అడిగింది లక్ష్మమ్మ. సుబ్బారావు తల్లి వంక తెల్లబోయి పిచ్చి చూపు చూశాడు. పాలు రంగరించడంలో కొంత నిమగ్నమైన లక్ష్మమ్మ ఈ చూపును సరిగా చూడలేదు. రెండోసారి ప్రశ్నతో సర్దుకొన్నాడు.

"నారుమడి మేస్తుంటే అదలించ బోతే తిరగబడి కుమ్మేసిందమ్మా" అన్నాడు. వెంటనే తల్లి దృష్టి నుండి ముఖం ప్రక్కకు తిప్పేసుకున్నాడు. జంకకుండా పలికే శక్తి సుబ్బారావులో లేదు, నమ్మితీరాలి లక్ష్మమ్మ! తమకున్న ఆవు లన్నిటిలోనూ పెద్దావు పట్టి 'సత్తిగోవు'. పసిపిల్లలైనా మెడ పట్టుకొని ఉయ్యాలలూగినా కొమ్ములు పట్టుకొని వేలాడినా, కాళ్లకి కిందకు దూరినా మాట్లాడని పెద్దావు దానిని ప్రాణానికి ప్రాణంగా చూసుకొంటున్న సుబ్బారావును, అదలించినంత మాత్రాన చచ్చేటట్లు కుమ్మి పాతేసిందంటే లక్ష్మమ్మకూ, ఊరందరకూ చాలా వింత విషయం. అయినా నమ్మారు.

"నా ఖర్మ దినాలకొద్దీ ఆ గంగిగోవుకు ఆ బుద్ధి పుట్టింది. దీంట్లో అనుకోవల సింది ఏముందిలే పెద్దమ్మా" అంది లక్ష్మమ్మ సుబ్బారావును చూడవచ్చిన పొరుగు పెద్దమ్మతో.

చుక్కలూడి పడ్డట్టు ఒకరోజున హఠాత్తుగా ఇద్దరు పోలీసులూ, ఎస్ ఇన్స్పెక్టరు గారూ కాంతయ్య యింటికి వచ్చి, కాంతయ్యనూ, ఒకవైపు ఏడుపూ ఒకవైపు ఉన్మాదాల మధ్య ఊగులాడుతున్న నారాయణమ్మనూ, వాళ్ళ్ని, వీళ్ళ్ని అన్ని ప్రశ్నలు వేసి వేధించుకు తిని పెదవులు విరుచుకొని వెళ్లిపోయారు. ఆ నాడంతా సుబ్బారావు గది విడిచి బైటకు రానేలేదు. ఎప్పుడూ గది తలుపులు గడియ వేసే ఉండేవి. పదిసార్లు పిలిచినా త్వరగా తలుపు తీసేవాడుకాదు. పిలవగా పిలవగా తీస్తే లక్ష్మమ్మను అలా వెళ్లనిచ్చి మళ్లా మళ్లీ గడియ బిగించుకొనేవాడు.

రానురాను అర్ధరాత్రి సమయాల్లో తనతో తానే మాట్లాడుకోవటం ప్రారంభించాడు. మంచం మీద నుండి దిగ్గున లేచి నిలబడటం తలుపు వద్దకు వచ్చి సావడిలోకి తొంగి చూడటం లాంటి చేతలు తరుచైనవి. ఈ చేతల వెనుక ఒక తపనా ఆ తపన వెనుక ఒక వేదనా ఉన్నాయి. ఒకటిరెండు సార్లు కెవ్వుమన్నాడు. లక్ష్మమ్మ ఉలిక్కిపడి లేచి వచ్చింది. మంచినీళ్లిచ్చి వెళ్లింది. పీడకలలేమోనని తెల్లవారగానే రంభయ్యలింగంగారి చేత రక్షరేకు కూడా కట్టించింది.

'అన్ని మందులూ టానిక్కులూ, వంట పుష్టికరమైన తిండీ ఏమైపోతున్నాయా' అని డాక్టరుగారు ఆశ్చర్యపోతున్నారు. కాని తనువు ఏమాత్రం పైకి వ్యక్తపర లేదు. పైగా దొరయ్యకూ, లక్ష్మమ్మకూ ఎక్కువగా సర్ది చెబుతున్నారు.

తెల్లవారు ఝామున పశువుల పాక ఊడ్చ డానికి వచ్చిన చిన్న పాలేరు ఎత్తుగా సంతోషంతో ఉక్కిరిబిక్కిరైపోయాడు. పెద్దావు ఈనేసింది. వాకిలి తుడవబోతున్న లక్ష్మమ్మ చీపురుకట్ట అక్కడే వదిలేసి పాకలోనికి వెళ్లింది. పెద్దావు మహా ఆప్యాయతతో దూడను నాకుతున్నది. దూడ లేవడానికి ప్రయత్నం చేస్తున్నది. కాని అప్పుడు ముట్టితే నొక్కి దూడను లేవనీయడంలేదు. లక్ష్మమ్మ రాగానే తలఎత్తి చూసి మళ్లీ తన పనిలో నిమగ్నమైపోయింది.

పెద్దావు పాదీ వెండి కరగబోసి పో పోసినట్లు తెల్లగా సర్వాంగ సుందరం ఉంటుంది. ఆ మాటకొస్తేనే కాదు, ఆ చుట్టు ప్రక్కల గ్రామాల్లో అంత నిండైన ఆవు లేదు. "ఏ శాపవశాన్నో భూమికి దిగి కామధేనువు కదయ్యా దొరయ్యా" అంటారు పురాణం ఆచార్యులుగారు పెద్దావును చూచినప్పుడల్లా.

ఆ ఆవును నా కివ్వకపోతే మీకూ నాకూ సంబంధమే లేదన్నంతవరకూ పుట్టింటి వారిని బెదిరించి పెద్దావును తోలి తెచ్చు కుంది జయలక్ష్మి. జయలక్ష్మి తండ్రి తండ్రుడుం మాటలాగ స్త్రీ అన్నదమ్ములు

ఈ ఆవునూ జయలక్ష్మికి ఋచ్చేయడానికి సుతరామూ యిష్టంలేదు. ఈ ఆవే సుబ్బారావును చచ్చేలా పొడిచిందంటే జయలక్ష్మి చాలా బాధపడింది. మనం చేసే ఏ పని, ఆడే ఏ మాట, ఏ అనర్థానికి దారితీస్తాయో ముందు తెలిస్తే యికనేం. అంతా అయిన తర్వాత "అది చేయకపోతే యిది జరగక పోను గదా" అని వ్యర్థంగా ఖేదపడతాము.

"మాంచి ఎత్తరైన గిత్తదూడ్నే పెట్టేసిందమ్మగారూ. నాసామిరంగా దీన్ని గానీ ఆచ్చేసి అంబోతు కింద వదిలేస్తే కృష్ణమూర్తిగారి ఒంబోతు దీని కాలి కిందకి దాడనుకోండి. ఏందమ్మగారూ" సత్తిగాడు తెగ సంబరపడిపోతున్నాడు. కృష్ణమూర్తి గారి అంబోతూ ఈ కాబోయే అంబోతూ ఢీ కొనగా కృష్ణమూర్తిగారి అంబోతు తోకముడుచుకొని పారిపోయే దృశ్యం వరసూ పోయింది సత్తిగాడి ఊలోనే.

లక్ష్మమ్మ కొంతసేపు కళ్లింతలు చేసుకొని ఆవునూ దూడనూ చూసి రెండడుగుల్లో యింట్లో ప్రవేశించి ఒప్పుడే నిద్ర లేస్తున్న కోడలితో అంది.

"పెద్దావు ఈనేసిందే గయా."

# మానవుడా జయంనీకు

లక్ష్మమ్మ సుబ్బారావు గదిలోనికి వెళ్లింది. తల్లి రాకకోసమే ఎదురుచూస్తున్న వాడల్లే సుబ్బారావు గుమ్మం వంకే చూస్తున్నాడు. అయితే ఆ చూపులో ఆత్రంలేదు. సంతోషం అంతకంటే లేదు. పైగా భయం దోబూచులాడుతున్నది.

"పెద్దావు ఈనేసిందిరా సుబ్బయ్యా" ఈ ఆవే కొడుకుని చిత్తుగా పొడిచి యింత చేసిందని లక్ష్మమ్మ ఆ క్షణకాలం మరిచి పోయింది.

"ఎప్పుడమ్మా" తెచ్చి పెట్టుకున్న కుతూహలంతో అన్నాడు సుబ్బారావు.

"ఏమో. రాత్రి ఏవేళ యీనేసిందో మరి. మన సత్తిగాడు పాక తుడ్వానికి వచ్చి చూసాడు."

సుబ్బారావు గుండెలో ఎవరో ఒస్సున పొడిచినట్టు మెలికలు తిరిగిపోయాడు. దాచ లేని బాధతో ముఖం వివర్ణమైపోయింది. నిర్జీవంగా తల్లి వంక చూడసాగాడు. కొడుకు కలవరాన్ని తల్లి గమనించింది. గమనించలేదు. కొందరికి కొన్ని మాటలలో ఒక అనుభూతి నిక్షిప్తమై ఉంటుంది.

ఆ మాటలు చెవి సోకగానే దానికి అనురూపమైన భావప్రకంపనం కలుగుతుంది. ఎంత గంభీరులూ ఆ సంచలనాన్ని దాచుకోలేరు. సుబ్బారావుకు, పాలు, పెద్దావు, ఏరు, చిన పాలేరు పేరు ఇవి వింటేచాలు కళ్లల్లో భయోద్వేగం తాండవమాడుతుంది.

"నెమ్మదిగా నేను తీసుకెడతాను. వస్తావా నాయనా. చూద్దువుగాని" అడిగింది తల్లి. సుబ్బారావు క్షణం ఆలోచించాడు. తల్లిని నిరుత్సాహపరచలేడు. పెద్దావు దృష్టి కెదురై నిలబడలేడు.

* * *

"వస్తానంటూ లేచి కూర్చున్నాడు. తల్లి చెయ్యి పట్టుకోబోయింది. అక్కర లేదని మెల్లగా లేచి తల్లి వెంట వెళ్లాడు. వెనుక జయలక్ష్మి వెళ్లింది. సత్తిగాడు అక్కడే ఉన్నాడు. దూడను తలనుండి తోకకుచ్చు వరకూ తెగ నిమురుతున్నాడు. పెద్దావు ఒకోసారి సత్తిగాడి చెయ్యిని కూడా దొరక పుచ్చుకొని నాకేస్తున్నది. లక్ష్మమ్మ, సుబ్బారావు, జయలక్ష్మి పాక చూరు కిందకు వచ్చారు. 'వచ్చిన వారెవరా' అని పెద్దావు తలెత్తింది. అంతే తోక తొక్కిన త్రాచులా కస్సుమంది. సుబ్బారావు అడుగు వెనకకు వేసి తూలిపడబోతే జయలక్ష్మి పట్టుకొంది. లేకపోతే పడిపోయేనాడే. ఆవు రెచ్చిపోయింది బుసలు కొడుతూ కట్టుకొయ్య చుట్టూ కల తిరుగుతున్నది. ఆ తిరగడంలో దూడను కూడా తొక్కి పారేస్తుందేమోననిపిస్తున్నది. సత్తిగాడు కొంచెం ఎడంగా తప్పుకున్నాడు. ఆవు సంరంభం ఎక్కువైపోయింది. ఆ తిరగడంలో కట్టుకొయ్య కదిలిపోతున్నది. మెడకన్ని సాగిపోతున్నది. ఏక్షణంలోనైనా కట్టుకొయ్య ఊడిపోవచ్చు. మెడకన్ని తెగిపోవచ్చు. అందరూ బొమ్మల్లా నిల్చున్నారు. ఏమి చెయ్యడానికి ఎవరికీ తోచలేదు. అసలిదంతా దేనికో కొంతసేపటి వరకూ ఎవరకూ అర్థమవ్వనేలేదు. సుబ్బారావుకు వళ్లంతా ముచ్చెమటలు పోసాయి. ఎండుటాకులాగ గజగజ లాడిపోతున్నాడు. కళ్లు గట్టిగా మూసుకొన్నాడు. కాళ్లు



అతో విచిత్రమైన భాష సుబ్బారావు కొక్కడికే తెలుసు. పెద్దావు కళ్ళ నుండి వెలువడుతున్న అగ్నిజ్వాల సుబ్బారావు మాత్రమే చూడగలడు. గంగన్న రావటం కట్టుకొయ్య ఊడిపోవటం ఒకేసారి జరిగాయి. బండి చక్రాన్ని చేటలా చెరగగల గంగన్న చేతులు పెద్దావును నిలువరించక పోతే సుబ్బారావు..........

"అమ్మగారూ. చినకావుగార్ని తీసికెళ్ళిపోండి గమ్మున" గంగన్న కర్తవ్యం చెప్పాడు. లక్ష్మమ్మా, సత్తిగాడూ సుబ్బారావును మోసికొని పోయినట్లు తీసుకొనిపోయారు ఇంట్లోకి. సుబ్బారావు కనుమరుగయ్యేంత వరకూ పెద్దావు బుసలు మానలేదు.

"నారుమడి మేస్తుంటే ఆదలించబోతే వింత పగపట్టింది" అందరూ ఈ దారిలోనే ఆలోచించారు.

రోజులు గడుస్తున్నవి. సుబ్బారావు నిజంగా కోలుకోవడంలేదు. శారీరకంగా కొంత శక్తి సమకూరింది. కాని ముఖంలో కళ్లల్లో కాంతిలేదు.

ఒక సాయంత్రం పెరట్లో కూర్చుని పెద్దావు దూడ మెడ పట్టుకొని దాని కళ్లల్లోకి గుచ్చిగుచ్చి చూస్తున్నాడు. ప్రక్కనే లక్ష్మమ్మ ప్రత్తిగింజలు కొలుస్తున్నది. జేరవేసి ఉన్న దొడ్డి తలుపు భళ్ళున తెరుచుకొంది. పెద్దావు బుసలు కొడుతూ మెరపులా వచ్చేసింది. "అమ్మ కొడుకోయ్" అని లక్ష్మమ్మ సుబ్బారావును చుట్టేసుకొంది. ఆవు రోజుతూ పాకలోనికి పోయింది.

మర్నాడు ఉదయం పొరుగింటి వియ్యపు రాలు ప్రయాణమై లక్ష్మమ్మతో చెప్పి పోదామని వచ్చింది. లక్ష్మమ్మ పెద్దావు పాలు పితుకుతున్నది.

'వెళ్లొస్తాను వదినే' అంది వియ్యపు రాలు.

"రెండు రోజులైనా ఉండకుండా ప్రయాణం కట్టేశావు. వచ్చిందేదీ. వెళ్లిందేదీ వదినా' అంది లక్ష్మమ్మ పాలు పితుకుతూనే.

"ఏదమ్మా నిన్ననే రాలేదని మీఅన్నయ్య గారప్పుడే కాళ్ళుకొరుకుతూ ఉంటారు.

# సాహసుడా జయం నీకు

(26వ పేజీ తరువాయి)

అది సరేగానీ మా పిల్లది చెప్పింది. సుబ్బారావు కొంచెం లేచి తిరుగుతున్నాడా ?" వియ్యపురాలు వాక్యం పూర్తి చేయలేదు. లక్ష్మమ్మ మోకాళ్ల మధ్య పాలచెంబు పదిగజాల దూరంలో దొర్లుతున్నది. ఒలికిన పాలలో లక్ష్మమ్మ వెల్లికిలాపడి పోయింది. పెద్దావు బుసలు కొడుతున్నది.

లక్ష్మమ్మ ఒక నిశ్చయానికి వచ్చింది. రాత్రి దొరయ్య ఇంటికి రాగానే "పెద్దావును కోడలి పుట్టింటికి తోలించెయ్యండి" అంది. దొరయ్య ఏదో అందామని పెదవి విరిచే లోగా గదిలో నుండి సుబ్బారావు అన్నాడు.

"వద్దమ్మా. పెద్దావును ఎక్కడకూ తోలించవద్దు"

తల్లితండ్రులకు కొడుకు అంతర్యమూ, ఆవు విపరీత ప్రవర్తనా అంతుపట్టలేదు. ఆ సాయంత్రం నుండే పెద్దావును ఏటి వార పొలంలో కట్టేయడానికి, పాలేరే పాలు పితికి తేవడానికి ఏర్పాటు చేసింది లక్ష్మమ్మ.

సుబ్బారావు కొంచెం లేచి తిరుగుతున్నాడు ఇంటిలోనే. తల్లి బలవంతం మీద రెండు రోజుల నుండి వీధిలో కూర్చుంటున్నాడు. తను ఒక్కడూ అయితే కొంతసేపు కూర్చుంటాడు. రెండోవాడు చేరితే లోనికి వచ్చేస్తాడు. పరధ్యానంగా కూర్చున్నపుడు ఎవరైనా వచ్చి పల్కరిస్తే, వారివంక అకస్మాత్తుగా కళ్ళు వచ్చిన జాత్యంధుడిలా, కలలో భీభత్స దృశ్యం చూసి మేల్కొన్నవాడిలా చూస్తాడు. చిరపరిచితమైన ముఖాలనే జన్మలో ఎరుగనట్లు వెర్రిగా చూస్తాడు. ఎవరిని చూచినా, ఎవరు పల్కరించినా కాళ్ళు గజగజ వణికిపోతాయి. మాటలు తడబడిపోతాయి. వీధి మెట్లు దిగి ఒక్క అడుగు వెళ్లలేడు. అతను చూచిన వస్తువల్లా భగ్గున మండిపోతుంటే, అతని కెదురైన కళ్లు నిప్పుకణాలు వర్షిస్తుంటే అతను నిలచిన చోటల్లా భూమి కృంగి పోతుంటే మిన్ను పెళపెళమని విరిగిపోతుంటే ఎక్కడకుపోతాడు?

ఒంటరిగా వీధిలో కూర్చున్న సుబ్బారావు అల్లంత దూరాన సూరయ్యను చూచి వెంటనే గదిలోనికి పోయి తలుపు వేసుకున్నాడు. సూరయ్య దొరయ్యగారి మండువాలోకి వచ్చారు. దొరయ్య చుట్టలు చుట్టుకుంటున్నాడు.

'ఎప్పుడొచ్చావు బావా' అన్నాడు దొరయ్య. సూరయ్య ఈమధ్య గ్రామంలో లేడు.

"రాత్రే వచ్చానుగాని.. సుబ్బారావు చేలోకి పోతున్నాడా"

"అబ్బే. ఏదీ. వీధిలోకైనా సరిగ్గా పోవడంలేందే. మనిషింకా సరిగ్గా తేలలేదు గదా. ఎక్కడ తగిలిందో ఏమో బొత్తిగా నొక్కుకుపోయాడు బావా"

"దిక్కుమాలి నావు ఎంత చేసింది.. ఫొటో అదీ తీయించి చూసావా. ఎక్కడన్నా ఎముక లేమన్నా విరిగాయేమో."

"అన్నీ అయినాయి. వంట్లో ఏమీ లేదన్నాడు డాక్టరు."

ఎముక విరిగింది ఎదకు. అది ఫోటో ఎలా చూపగలదు? డాక్టరు ఎలా చెప్ప గలడు? దొరయ్య చుట్టిన చుట్టల్లో ఒకటి తీసి సూరయ్య కిచ్చాడు. సూరయ్య అందుకొని దొరయ్యకు దగ్గరగా జరిగి గొంతు కొంత తగ్గించి "ఇది నీకు చెప్పానా బావా" అన్నాడు.

'ఏదీ' అన్నాడు దొరయ్య సూరయ్య వంక చూసి.

"అయితే నీకు చెప్పలేదన్న మాట. కాంతయ్యగారి సత్తిబాబు శవాన్ని పట్నంలో కోసి చూసారుగా"

"అవును. విన్నాను."

"మా పెద్దల్లుడవ్వ ఆ డాక్టర్గా రిదీ శవం కోసి పరీక్ష చేసినాయన కలిసి చదువుకున్నారటలే ఆయన చెప్పాడట. మీ అల్లుడు మా అనసూయతో చెబుతుంటే విన్నాను" కొంచెం ఆగి అందుకొన్నాడు "సత్తిబాబు కణత ఎముక పగిలి ఉందట. అదీగాక మెడనరాలు అన్నీ నాసుకుపోయి కనుగుడ్లు పైకి వచ్చేసి ఉన్నాయంట. ఇంకా ఏదో చెబుతుంటే నేను వెళ్ళాను గదిలోకి. ఇంక చెప్పలేదు. తర్వాత వివరంగా అడుగుదామనుకొన్నానుగానీ ఆయన తెల్లవారుఝామునే అర్జంటుగా వెళ్లి

పోయాడు. సత్తిబాబు తాటిచెట్టె పంటెన దాటుతూ ఏట్లో పడిపోయి ఉంటాడను కున్నాంగద బావా"

"దాని దేం ఉంది. ఏట్లో కొట్టుక, పోతుంటే ఏరాయో తగిలి కణత బద్దలై ఉంటుంది"

"మరి మెడనరాలు వాచుకుపోవటం ఏంటి"

"వంకల్లో ఆ రాయికీ ఆ మోడుకీ కొట్టుకుంటే వాచుకుపోవటయ్యా"

ఆరిపోయిన చుట్టను అంటించడానికి సూరయ్య అగ్గిపుల్ల గీస్తున్నాడు. గదిలో ఏదో దభేలున పెద్ద శబ్దం వినిపించింది. దొరయ్య సుబ్బారావు గదిలోనికి వెళ్ళాడు. ఒక్కదూకులో. గదిలోనికి వెళ్లిన దొరయ్య 'సూరయ్య బావా' అని కంగారుగా కేక వేసాడు. సూరయ్య వెళ్ళాడు. లక్ష్మమ్మ వచ్చింది. సుబ్బారావు మంచం మీదనుండి కిందకు బోర్లాపడిపోయాడు. సచేల స్నానం చేసినట్లు వంటిమీద పంచె, బనీను తడిసి పోయాయి. గుప్పిళ్ళు బిగించి, పళ్లు గిట్ట కరుచుకొని ఉన్నాయి. శరీరం ఆపాద మస్తకం మలేరియా జ్వరం కుదుపులాగ వణికిపోతున్నది. దొరయ్యా, సవురయ్యా సాయంపట్టి మంచంమీద పడుకోబెట్టారు. సుబ్బారావు కళ్ళు తెరిచే ఉన్నాయి. కాని అవి దేనినీ చూడటంలేదు. భయాన్నంతా ముద్ద చేసి దానితో మనిషి ముఖం మలిచి పెట్టినయితే అది ఇప్పటి సుబ్బారావు ముఖంలా ఉంటుంది. కడకిది మూర్ఛలోకి దింపిందే మోనని హడలిపోయింది లక్ష్మమ్మ.

'నీ వంట్లో ఎలా ఉంటున్నది నాయనా' అని లక్ష్మమ్మ రోజు కెన్నిసార్లు అడుగు తున్నది. ఏమని చెప్పగలడు ఎలా చెప్ప గలడు వంటిమీద గాయాలు చూప గలడు. కడుపునొప్పి అని చెప్పగలడు. కాని తనలోని నరకాన్ని ఎలా వివరించగలడు. అంతర్గతమైన సంక్షోభాన్ని వర్ణించ గల భాష ఇంకా ప్రపంచంలో పుట్ట లేదు. భాష కందని అనుభూతులెన్నో.

సంజ దీపం తెచ్చి గదిలో పెట్టి వెళ్లింది లక్ష్మమ్మ. సుబ్బారావు మంచంమీద వెల్లకిలా పడుకొన్నాడు. దృష్టి అప్రయ







[illegible]

# కేశవర్ధిని

రెడిమిక్స్‌డ్ హేర్ ఆయిల్

కొనండి.




అన్ని స్టోర్లలో లభించును.

## కేశవర్ధిని ప్రొడక్సు

మద్రాసు-14.

## తెలుసుకోదగ్గవి

ఈ పుస్తకంలో మీరు వెంటనే తెలుసుకోదగ్గ అనేక అద్భుత విషయాలున్నాయి అన్ని మంచి యింగ్లీషు పత్రికలు, పుస్తకాలు ఒక సంవత్సరమంతా చదివి, వాటిలో ఆశ్చర్యాన్ని ఆనందాన్ని అనుభవాన్ని విజ్ఞానాన్ని ఎక్కువ చేసే అనేక గొప్పవిషయాలు ఏరి కూర్చి ఇందులో యివ్వబడ్డాయి పది సామాన్య జన్మలలో రాని అనుభవ ఆనందాలను దీన్నొకసారి కాలక్షేపంగా చదివినంతలో పొందగలరు అసలు దర రూ.10 అయినప్పటికి దేశసేవ ప్రచురణాలు ఏలూరు, ఆంధ్రకు వెంటనే వ్రాసి తెప్పించుకొనేవారికి వి. పి. పోష్టు ఖర్చులతో సహా రూ. 5 లకే పంప బడుచున్నది

## చిత్రకళ నేర్చుకొనండి!

చిత్రకళ నేర్చుకొనవలెనను కోరికఉన్న స్త్రీ-పురుషులకు చక్కని అవకాశము. 'పోస్టల్ ట్యూషన్' ద్వారా, ఇంటివద్దనే ఉండి రెండు సంవత్సరాల్లో, లేక ఒకసంవత్సరంలో, 'ఆర్టుకోర్సు' నేర్చుకొనవచ్చును. బోధనాభాషతెలుగు, 'ప్రాస్పెక్టస్'కొరకు 25 పై. స్టాంపులను పంపించండి!

గాయత్రీ చిత్ర విద్యాలయము

మల్లాయపల్లి

పోస్టు: నెల్లాపూర్: తాలూకా: సిద్దిపేట

మెదక్‌జిల్లా (ఆం. ప్ర.)

## మహాసప్రదా జయంనీకు

క్షణంగా గోడ మీద పటం మీద నిలిచింది. రెండు నిముషాలు స్థిరంగా పటం వంకే చూసాడు. తనకు తెలియకుండానే కెవ్వు మన్నాడు. పటంలో మార్కండేయుడు శివలింగాన్ని రెండుచేతులా కౌగలించు కున్నాడు. అతని మెడకు బిగించి ఉన్న పాశం ఒక కొనను పట్టుకొని లాగుతున్నాడు. దున్నపోతు మీద కూర్చున్న యముడు. లింగోద్భవుడైన రుద్రుడు ఒకచేత మార్కండేయుని తల నిమురుతూ, రెండో చేతిలో ఉన్న త్రిశూలాన్ని యమునికి గురిపెట్టి నిమురుతున్నాడు. ముక్కంటి మూడవ కన్నుల నుండి ప్రళయానల జ్వాలలు యముని పైకి దూకుతున్నాయి.

లక్ష్మమ్మ ఒక్క అంగలో వచ్చింది గది లోనికి. సుబ్బారావు రెండు చేతులతోనూ కళ్లు కప్పుకున్నాడు. ఎండుటాకులాగా రెపరెపలాడిపోతున్నాడు.

"ఏం నాయనా" తల్లి పలకరించింది. సుబ్బారావు మాట్లాడలేదు. కొడుకు శరీరాన్ని స్పృశించి మళ్లీ అడిగింది. వేలి వ్రేళ్ల సందుల్లోంచి తల్లివంక బిత్తరి చూపులు చూసాడు. లక్ష్మమ్మ గుండె నెవరో ఉక్కు గుప్పెటల్లో పట్టేసిండారు. అది నీరై రెండు కన్నుల నుండి జారిపోయింది.

దిగులుగా దినాలు, వారాలు, నెలలు గతించాయి.

చాలీచాలని చర్మాన్ని సాగదీసి కుట్టిన ఎముకల మూటలా తయారయ్యాడు సుబ్బారావు. అతని నడి తిరిగిన కండరాలు గాలిలో పెట్టిన కర్పూరపు బిళ్లల్లా, సూర్య రశ్మికి మంచుబిందువుల్లా హరించుకొని పోయాయి.

జయలక్ష్మి తండ్రి మళ్లీ ఉత్తరం వ్రాయించాడు, ఒకవారం రోజుల్లో అమ్మాయిని తీసుకెళ్లడానికి వస్తున్నానని. సుబ్బారావు ఈ వారం రోజుల్నించీ కొంచెం కలలికగా తిరుగుతున్నాడు. అప్పుడప్పుడు వీరుగు వారి అరుగు మీదకు కూడా వెళ్తున్నాడు. ముసుపటి చైతన్యం తిరిగి పుంజుకొంటున్నాడు. చూపుల్లో ఇదివరకున్న బెరుకు, వెర్రి లేవు. లక్ష్మమ్మ కొంత కుదుటపడింది.

జయలక్ష్మికి నెలలు నిండాయి. తండ్రి వచ్చాడు. ఇప్పుడైనా పంపకపోతే వీలులేదని గట్టి పట్టుపట్టాడు. ఇదివరలో ఒకసారి వచ్చి ఎవ్వరినీ ఒప్పించలేక కడకు జయలక్ష్మి కూడా సుముఖంగా లేనిమూలాన తిరిగి వెళ్లాడు. ఇప్పుడు లక్ష్మమ్మ మెత్తబడింది. దొరయ్య అంగీకరించాడు. జయలక్ష్మి మౌనం వహించింది. జయలక్ష్మి పురిటికి పుట్టింటికి వెళ్లింది.

అన్నిరాత్రులూ తెల్లవారుతాయి. అమావాస్య రాత్రి తెల్లవారుతోంది. తెల్లవారు ఝామున పోతున్న చీకటి రానున్న వెలుగూ పెనగులాడుతున్నాయి. లక్ష్మమ్మ లేచి పెరట్లోకి వచ్చింది. పెరటి తలుపులకు లోన గడియ వేసిలేదు. "అయ్యో రాత్రి గడియ వేయడం మర్చిపోయాను గాబోలు. నా మరుపు కూలా" అనుకుంది. గంగన్న తలుపు తోసుకొని వచ్చాడు. లక్ష్మమ్మ లోనికి వెళ్లి పాలచెంబు తెచ్చి గంగన్నకిచ్చి "బేగిరారా గంగన్నా మీ బాపుగారు కాకినాడ వెళ్తారట" అంది.

రోజూ ఉదయమూ, సాయంత్రమూ గంగన్నే పాలలో ఉన్న పెద్దావు పాలు పితికి తెస్తున్నాడు. గంగన్న పాల దగ్గర కెళ్లేటప్పటికి వెలుగు చీకటినిపూర్తిగా కబళించి వేసింది.

గంగన్న పాల గేటు తలుపులు తోసి పెద్దావు కట్టి ఉన్న పంచమూలకు చూసి నిల్చున్న చోటనే నిలువునానాతి బొమ్మైపోయాడు.

పెద్దావు మొంటరికాళ్ల మొరదు విసి రేసినట్లున్న కాలు చేతులలో వెల్లకిలా పడి ఉన్నాడు సుబ్బారావు. పెద్దావు కట్టు కొయ్యనే ఉంది. సుబ్బారావును మూచూ స్తున్నదల్లా గేటు చప్పుడు కాగానే తలఎత్తి గంగన్నను చూసి తిరిగి సుబ్బారావుపై తల దించింది. దాని చేరెడేసి కళ్లు క్షణంలో సగంలో గండ్లు పడబోయే చెరువుల్లా ఆ కంపించిపోతున్నాయి. సుబ్బారావు కుడి చేతి సమీపంలో పడి ఉన్న 'ఎండ్రిన్' డబ్బా అతని హృదయ దళన విషాద జీవిత కావ్యానికి 'స్వస్తి' చెబుతున్నది.

క్షణికమైన ఆవేశాలకు, ఉద్రేకాలకు లొంగి ఏ మానవుడు ఏ దుష్కృహూర్తాన ఏ దుష్కృత్యం చేసేస్తాడో ఎవ్వడూ చెప్పలేడు. తెలిసి చేసినా, తెలియక చేసినా దానిని వెంట వేసుకొని అంతఃకరణ వేయి గొంతులతో వెన్నాడి అహర్నిశమూ జీవితాన్ని కోటి రంపాలతో కోస్తుంది. మానవు డెవ్వడూ దానికి తట్టుకోలేడు.

పెద్దావు మళ్లీ తల ఎత్తేటప్పుడు గండ్లు తెగిన చెరువులు పొర్లిపోయాయి. వెల్లువ లాంటి ఆ అశ్రుజలంతో సుబ్బారావు గుండెలో కొంతకాలంగా చెలరేగిపోతున్న దావాగ్ని పూర్తిగా ఆరిపోయింది.

పెద్దావు తలఎత్తి 'అంబా' అని మూలి గింది.

పొలపొలంతా పునాదులతో కదిలి కరిగి పోయింది.

పొలలో ఉన్న పశువులన్నీ మూలిగాయి.
పైన విహరిస్తున్న పక్షులు మూలిగాయి.
చుట్టూ ఉన్న ప్రకృతి మూలిగింది.

ప్రక్కనే ప్రవహిస్తున్న, సర్వమూ తెలి సిన చిరంతన యాత్రికురాలు "మాన వుడా! జయుం సీక"నే పల్లవి పాడుకుంటూ మెల్లగా సాగిపోతున్నది. ●


హైటెక్స్

అలంకరణ సామగ్రి

* హైటెక్స్ కాటుక
* హైటెక్స్ బిందీ
* హైటెక్స్ కుంకుం పేస్ట్




: తయారు చేయువారు :
అరవింద్ లేబరేటరీస్
పోస్టుబాక్సు నెం. 1415, మద్రాసు-17.


